



# విభారె
తెలుగు దినపత్రిక
VIBHARE TELUGU DAILY





PUBLISHED FROM KURNOOL ఎడిటర్: ఆవుల విజయ భాస్కర్ రెడ్డి బుధవారం 01-11-2023 సంపుటి: 06 సంచిక: 57 పేజీలు: 8 వెల: రూ 3-00




**రాజమండ్రి జైలునుంచి విడుదల**
**మీడియాతో మాట్లాడకుండా..ర్యాలీలు లేకుండా ఆంక్షలు**
**నారాలోకేశ్, బాలకృష్ణ, బ్రాహ్మణి, దేవాన్షుల రాక**
**జైలు వద్దకు భారీగా చేరుకున్న టిడిపి శ్రేణులు**
**కాన్వాయ్ ద్వారా ఉండవల్లి నివాసానికి పయనం**

అమరావతి,రాజమండ్రి,అక్టోబర్31 : ఏపీ హైకోర్టు మధ్యంతర బెయిల్ మంజూరు చేయడంతో చంద్రబాబునాయుడు రాజమండ్రి జైలు నుంచి విడుదల అయ్యారు. ఉదయం పదిన్నరకు హైకోర్టు మధ్యంతర బెయిల్ మంజూరు చేస్తూ తీర్పునిచ్చింది. వెంటనే షరతుల మేరకు ఏసీబీ కోర్టులో రెండు ష్యూరిటీలను దేవినేని ఉమ, బొండా ఉమ సమర్పించారు. ఆ తర్వాత రిలీజ్ ఆర్డర్‌ను ఏసీబీ కోర్టు నుంచి జైలుకు పంపించారు. లాంఛనాలు పూర్తి కావడంతో నాలుగుగంటల సమయంలో ఆయన జైలు నుంచి బయటకు వచ్చారు. చంద్రబాబుకు బెయిల్ మంజూరు కావడంతో ఆయన జడ్ ప్లస్ సెక్యూరిటీ సిబ్బందితో పాటు ఆయన కాన్వాయ్ ఉండవల్లి నుంచి రాజమండ్రికి వచ్చింది.ఎన్ఎస్‌జీ సెక్యూరిటీ మొత్తం జైలు వద్దకు వచ్చింది. చంద్రబాబు కుటుంబసభ్యులు అందరూ జైలు వద్దకు వచ్చారు. నారా లోకేష్, బాలకృష్ణ కూడా వచ్చారు. పెద్ద ఎత్తున జనంరావడంతో..వారినిఅదుపు చేసేందుకు కిలోమీటర్ ముందే పోలీసులు బారికేడ్లను పెట్టారు. అయితే టీడీపీ కార్యకర్తలు తోసేసుకుని వెళ్లిపోయారు. చంద్రబాబు తన రాజకీయజీవితంలో యాభై రోజుల పాటు ఎప్పుడూ బయట కనిపించకుండా ఉండలేదు. ఇన్ని రోజుల తర్వాత బయటకు వచ్చిన చంద్రబాబును చూసేందుకు పెద్ద ఎత్తున జనం వచ్చారు.రోడ్డు మార్గం ద్వారా చంద్రబాబు ఉండవల్లిలోని నివాసానికి వెళ్లారు. చంద్రబాబు ర్యాలీచేయవద్దని కోర్టు ఆదేశించింది. అయితే ఎలాంటి ర్యాలీలు చేయడం లేదని టీడీపీ స్పష్టం చేసింది. చంద్రబాబు విడుదలవుతున్న సమయంలోనే ఏపీ సీఐడీ అధికారులు హడావుడిగా హైకోర్టులోలంచ్‌మోషన్ పిటిషన్ దాఖలు చేశారు. ర్యాలీలు చేయకుండా చూడాలని.. మీడియాతో మాట్లాడవద్దని.. డీఎస్పీలు ఆయనపై నిఘా పెట్టేందుకు అనుమతించాలని కోరారు. దీనిపై విచారణ జరిపిన ఏపీ హైకోర్టు కీలక ఆదేశాలు ఇచ్చింది. రేపటి వరకూ చంద్రబాబు ఎలాంటి ర్యాలీలు చేపట్టవద్దని హైకోర్టు ఆదేశించింది. మీడియాతో మాట్లాడవద్దని ఆంక్షలు విధించింది. సీఐడీదాఖలుచేసిన పిటిషన్ పైకౌంటర్ పిటిషన్‌దాఖలుచేయాలనిచంద్రబాబు తరపు న్యాయవాదు లను హైకోర్టు ధర్మాసనం ఆదేశించింది. ఎలాంటి రాజకీయ కార్యక్రమాల్లో చంద్రబాబు పాల్గొనద్దని,రేపటివరకుచంద్రబాబుమీడియాతోమాట్లాడొద్దనిహైకోర్టు నిర్దేశించింది. చంద్రబాబు దాఖలు చేసుకున్న క్వాష్ పిటిషన్ పై తీర్పు సుప్రీంకోర్టులో ఎనిమిదో తేదీలోపురానుంది.సుప్రీంకోర్టులోవచ్చేతీర్పును బట్టిచంద్రబాబు తదుపరిన్యాయ పోరాటం ఉండేఅవకాశంఉంది. ఒక వేళచంద్ర బాబుకు17ఏ వర్తిస్తుందనిసుప్రీం కోర్టు తీర్పుచెబితే..ఆయనపై పెట్టిన కేసలేవీ చెల్లవు.ఆయనకు విదించినరిమాండ్‌కు చట్టవిరుద్ధంగాప్రకటించినట్లవుతుంది ఒకవేళ17ఏ వర్తించదను కుంటే. .ఆయనపై తనపై నమోదైన కేసుల విషయంలో న్యాయపోరాటం చేయాల్సి ఉంటుంది.

## ఆరోగ్యశ్రీ యాప్ డౌన్లోడ్ చేసుకునేలా చర్యలు చేపట్టండి

**మెడికల్ అధికారులను ఆదేశించిన జిల్లా కలెక్టర్ డా.మనజిర్ జిలాని సమూన్**



విభారె న్యూస్ నంద్యాల మా ప్రతి నిధి అక్టోబర్ 31:-జగనన్న ఆరోగ్య సురక్ష క్యాంపులలో గుర్తించి రెఫర్ చేసిన పేషెంట్లను సంబంధిత ఆస్పత్రులకు తరలించేందుకు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని జిల్లా కలెక్టర్ డా.మనజిర్ జిలాని సమూన్ మెడికల్ అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్లో వైద్య ఆరోగ్య శాఖ ప్రగతి అంశాలపై కలెక్టర్ సంబంధిత అధికారులతో కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశంలో అడిషనల్ డిఎంహెచ్వో డా. శారదాభాయి, డిసిహెచ్ఎస్ కోఆర్డినేటర్ డా.జప్రూళ్ల, ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి సూపర్డెంట్ వరప్రసాద్, డిఎల్డివో జనార్ధన్ తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డా. మనజిర్ జిలాని సమూన్ మాట్లాడుతూ జగనన్న ఆరోగ్య సురక్ష క్యాంపులలో గుర్తించి రెఫెర్ చేసి పెండింగులో వున్న 3500 కేసులను ఏఎన్ఎమ్, వాలంటీర్ల ద్వారా సంబంధిత ఆసుపత్రులకు తరలించించేందుకు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని మెడికల్ అధికారులను ఆదేశించారు. అలాగే ఆరోగ్య మిత్రలు నిర్లక్ష్య ధోరణి వ్యవహరించకుండా సంబంధిత రిఫరల్ కేసులను ఆరోగ్యశ్రీ పరిధిలోకి వచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని ఆరోగ్యశ్రీ జిల్లా కోఆర్డినేటర్ ను కలెక్టర్ ఆదేశించారు. 10 లక్షల మంది ఆరోగ్యశ్రీ యాప్ డౌన్లోడ్ చేసుకునే లక్ష్యంలో భాగంగా ఇప్పటివరకు 1,64,449 మంది మాత్రమే డౌన్లోడ్ చేసుకున్నారని.... నిర్దేశించిన లక్ష్యాన్ని చేరుకునేందుకు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని మున్సిపల్ కమిషనర్, ఎంపీడీవోలను కలెక్టర్ ఆదేశించారు. ఆత్మకూరు డోన్, మిడుతూరు, గడివేముల తదితర ప్రాంతాలలో తక్కువగా ప్రగతి ఉందని సంబంధిత మున్సిపల్ కమిషనర్లు, ఎంపీడీవోలపై చర్యలు తీసుకోవాలని కలెక్టర్ డి ఎల్ డి వో ను సూచించారు.

## ఈ సంతోషం అందరిదీ : నారా భువనేశ్వరి



విజయనగరం,అక్టోబర్31(ఆర్ఎన్ఎ): స్కిల్ డెవలప్‌మెంట్ కేసులో టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడుకు బెయిల్ మంజూరు అవడంపై ఆయన సతీమణి నారా భువనేశ్వరి స్పందించారు. మంగళవారం మీడియాతో మాట్లాడుతూ చంద్రబాబుకు బెయిల్ రావడంపై తానే కాదు ప్రజలందరూ సంతోషిస్తున్నారన్నారు. నేడు జనం గెలిచారని.. ఈ సంతోషం అందరిది అని అన్నారు. చంద్రబాబు క్షేమంగా జైలు నుంచి రావాలని ప్రార్థించిన అందరికీ కృతజ్ఞతలు తెలియజేశారు. అలాగే రైలు దుర్ఘటన బాధితులు త్వరగా కోలుకోవాలని దేవుడిని ప్రార్థిస్తున్నట్లు భువనేశ్వరి తెలిపారు. కాగా.. టీడీపీ అధినేత చంద్రబాబు అరెస్ట్ తర్వాత రాజమండ్రికి వచ్చిన భువనేశ్వరి గత 53 రోజులుగా అక్కడే ఉన్నారు. చంద్రబాబు విడుదల కోరుతూ అనేక కార్యక్రమాల్లో పాల్గొన్నారు. అలాగే చంద్రబాబు పట్ల ప్రభుత్వ తీరుపై విమర్శలు గుప్పించారు. పలు మార్లు రాజమండ్రి జైలుకు వెళ్లి చంద్రబాబుతో ములాఖత్ అయ్యారు. భువనేశ్వరికి పలువురు నేతలు మద్దతు తెలుపుతూ పరామర్శించారు.

## ఏపీ హైకోర్టు న్యాయమూర్తిగా గుహనాధన్ ప్రమాణ స్వీకారం



అమరావతి, అక్టోబర్ 31(ఆర్ఎన్ఏ): రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తిగా జస్టిస్ గుహనాథన్ నరేందర్ ప్రమాణ స్వీకారం చేశారు. రాజ్‌భవన్‌లో సోమవారంసాయంత్రంజరిగినకార్యక్రమంలోగవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్.. ఆయనతో ప్రమాణం చేయించారు. ఈ కార్యక్రమానికి హైకోర్టు ప్రధాన న్యా యమూర్తి జస్టిస్ ధీరజ్‌సింగ్ ఠాకుర్ హాజరయ్యారు. ప్రమాణ స్వీకారం తర్వాత గవర్నర్, ప్రధాన న్యాయమూర్తి.. జస్టిస్ నరేందర్‌కు అభినందనలు తెలిపారు. హైకోర్టుకు చెందిన పలువురు న్యామూర్తులు పాల్గొన్నారు.

## చంద్రబాబుకు బెయిల్ పై ప్రవాసాంధ్రులు సంతోషం

**వాషింగ్టన్ డీ.సీ లో గాంధీ విగ్రహానికి పూలమాలు**

వాషింగ్టన్ డీసీ,అక్టోబర్31(ఆర్ఎన్ఎ): చంద్రబాబుకు బెయిల్ రావడంపై ప్రవాసాంధ్రులు సంతోషం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వాషింగ్టన్ డీ.సీ లోని భారత రాయబార కార్యాలయం వద్ద జాతిపిత మహాత్మాగాంధీ విగ్రహానికి పూలతో ఘన నివాళి అర్పించారు. 'నిజం గెలవాలి' అని మహాత్ముని సాక్షిగా నినదించారు. ఈ కార్యక్రమాన్ని భాను ప్రకాష్ మాగులూరి సమన్వయ పరిచారు.ఏనాటికైనా సత్యమే గెలుస్తుందని రుజువయ్యిందన్నారు. ప్రజలకు దూరం చూసే కుట్రలో భాగంగానే చంద్రబాబుపై అక్రమ కేసు నమోదు చేశారు. మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు పట్ల ప్రభుత్వం దుర్మార్గంగా వ్యవహరిస్తోంది. న్యాయం చేయాల్సిన చోట జాప్యం జరగటం అన్యాయం అని అన్నారు. రాష్ట్రంలో ప్రజాస్వామ్యం రోజురోజుకూ పతనమవుతోందన్నారు. తెలుగువారి అభ్యున్నతి కోసం ఒక శ్రమ జీవి చేసిన చెదరని, చెరిగిపోని శతాబ్దపు సంతకం నారా చంద్రబాబు నాయుడని నినదించారు. తమ బిడ్డల భవిష్యత్తుకు ఆనాడు ఆయన చేసిన నిరంతర కృషి, తీసుకున్న విప్లవాత్మక నిర్ణయాలు, పట్టు వదలని సత్సంకల్పం ఫలితమే ఈనాడు అమెరికాలో తెలుగు జాతి శాశ్వత విజయకేతనం అన్నారు.

## విస్తృతంగా జగనన్న ఆరోగ్య సురక్ష

**392 జగనన్న సురక్ష శిబిరాలు : జిల్లా కలెక్టర్ గౌతమి**



అనంతపురం, అక్టోబర్ 31, జిల్లాలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం కింద శిబిరాలను విస్తృతంగా నిర్వహించడం జరుగుతోందని జిల్లా కలెక్టర్ ఎం.గౌతమి పేర్కొన్నారు. మంగళవారం అనంతపురం నగరంలోని శ్రీనివాసనగర్ యూపీహెచ్సి వద్ద ఏర్పాటు చేసిన జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరాన్ని స్థానిక ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డితో కలిసి జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఇప్పటివరకు 392 జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరాలను పూర్తిచేయడం జరిగిందన్నారు. ఆరోగ్య సురక్ష శిబిరాలను నవంబర్ 24వ తేదీ వరకు నిర్వహించడం జరుగుతుందన్నారు. అర్బన్ లో ఆరోగ్య సురక్ష శిబిరాలకు వస్తున్న ప్రజలకు ఎక్కువ సమయం కేటాయించి పరీక్షించాలని రీ షెడ్యూల్ చేసుకుని ఎక్కడ ఎక్కువ రద్దీ లేకుండా, హడావిడి లేకుండా క్యాంపులను నిర్వహిస్తున్నామన్నారు. నిర్వహించి అవసరమైతే అనంతపురం జిజిహెచ్, ఇతర ప్రైవేట్ ఆరోగ్యశ్రీ నెట్వర్క్ ఆస్పత్రులకు రెఫరల్ చేస్తున్నామని, 15 రోజుల్లోపు ఆరోగ్యశ్రీ ఆసుపత్రులకు తీసుకెళ్లి వారికి చికిత్స అందించడం, తరువాత ఫాలోఅప్ యాక్షన్ తీసుకోవడం జరుగుతోందన్నారు.

## ఈవీఎంలను నిల్వ ఉంచిన కేంద్రాన్ని తనిఖీ చేసిన ఎస్పీ



విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి అక్టోబర్ 31:- నంద్యాల పట్టణంలోని మార్కెట్ యార్డ్ లో ఈవీఎంల భద్రత గోడౌన్లో ఉన్న ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాలు నిల్వ ఉంచిన ప్రాంతాన్ని నంద్యాల జిల్లా ఎస్పీ కె.రఘువీర్ రెడ్డి ఆకస్మికంగా తనిఖీ చేశారు.ముందుగా సిబ్బంది హాజరు పట్టికను అలాగే సెక్యూరిటీగా విధులు నిర్వహిస్తున్న పోలీసు అధికారులు ఉన్న ప్రదేశాలను పరిశీలించారు. అలాగే మార్కెట్ యార్డ్ గోడౌన్ లోని పరిసరాలు, భద్రతపై ఆరాతీసి ఎల్లపుడూ డ్యూటిలో ఉన్న సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని.గోడౌన్ పరిసర ప్రాంతాలపై ఎల్లపుడూ నిఘా ఉంచి ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చూసుకోవాలని, సిబ్బంది పర్యవేక్షన పై ఒక అదికారిని నియమించాలని,సిబ్బంది సంఖ్యను పెంచి భద్రతను మరింత కట్టుదిట్టం చేయాలని సంబందిత అదికారులను జిల్లా ఎస్పీ ఆదేశించారు.ఈ కార్యాక్రమంలోజిల్లా ఎస్పీ గారితో పాటు అడిషనల్ఎస్పీఅడ్మిన్‌జి .వెంకటరాముడు,ఎఆర్అడిషనల్ఎస్పీ జి.చంద్రబాబు ,నంద్యాల టౌన్ డీఎస్పీ సి.మహేశ్వర్ రెడ్డి , ఏ.ఆర్ డిఎస్పి రంగముని ,నంద్యాల టౌన్ సీఐ లు ప్రభాకర్ రెడ్డి ,దస్తగిరి బాబు ,రవీంద్ర ,ఇస్మాయిల్ ,ఆర్ ఎస్సై లు సుధాకర్ ,మంజునాథ్ శ్రీనివాసులు పాల్గొన్నారు.

## జగనన్నతోనే పేదల అభ్యున్నతి... ఎమ్మెల్యే చెన్నకేశవరెడ్డి.




×ఎమ్మిగనూరు టౌన్, అక్టోబర్ 31 విభారె న్యూస్:-ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి తోనే పేదల అభ్యున్నత అని ఎమ్మెల్యే చెన్నకేశవరెడ్డి అన్నారు మంగళవారం స్థానిక కొన్ని కమ్యూనిటీ హాల్ నందు ఆంధ్రప్రదేశ్ కు జగన్ ఎందుకు కావాలంటే అనే కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా చెన్నకేశవరెడ్డి మాట్లాడుతూ పార్టీ నాయకులు, కార్యకర్తలు, సచివాలయ వాలంటీర్లు, గృహ సారధులు ప్రతి గ్రామానికి వెళ్లి సీఎం జగన్మోహన్ రెడ్డి చేపట్టిన పథకాలు, అభివృద్ధి గురించి ప్రజలకు తెలిపాలని కోరారు.ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు ఎర్రకోట జగన్మోహన్ రెడ్డి, మండల కన్వీనర్ బసిరెడ్డి, ముఖ్య నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# సంపాదకీయం

మంగళవారం 31-10-2023

## కొండను తవ్వి ఎలుకను పట్టినట్లు..!

దేశ రాజకీయాల లోతుగా గమనిస్తే... మనకు పైకి కనపడే అవినీతి కుంభకోణాల వెనుక అనేక రాజకీయ పన్నాగాలు ఉన్నాయన్న సందేహం కలుగుతోంది. ఎందుకంటే ఇప్పటి వరకు ఏ ఒక్క కేసులోనూ అవినీతి బట్టబయలు కాలేదు. అవినీతి కేసులోనే జగన్ బెయిల్‌పై ఉంటూ ఎపి సిఎంగా ఉన్నారు. ఇప్పుడు చంద్రబాబును అవినీతి కేసులో జైలులో వేశారు. అవినీతిని ఎవరూ సమర్థించడం లేదు. అలాగే రాజకీయ అవినీతే దేశంలో వేళ్లూనుకుంది. తెలంగాణలో కెసిఆర్ అవినీతి గురించి మాట్లాడుతున్న బిజెపి వారు ఒక్క ఆధారం కూడా చూపడంలేదు. అలాగే కేసు పెట్టడంలేదు. ఎన్నికల్లో లబ్దికోసం మాట్లాడుతున్నారు. ఢిల్లీ సిఎం కేజ్రీవాల్ విషయంలో మాత్రం దూకుడు ప్రదర్శిస్తున్నారు. ఇప్పటికే సిబిఐ విచారణకు హాజరయ్యా రు. తాజాగా ఇడి నోటీసులు ఇచ్చింది. కవిత విషయంలో కొండంత రాగం తీసి..అన్నట్లుగా తయారయ్యింది. ఇలా కేసులన్నీ వేధింపుల కోసమేనా..ఏమైనా తేల్చేది ఉందా అన్న అనుమానాలు కలుగుతున్నాయి. ఎన్నికల ముందు అవినీతి గురించి మాట్లాడుతున్న బిజెపి ప్రభుత్వం లేదా నేతలు..అవినీతి కేసులను నిగ్గదీయాలి. నిజాలు రాబట్టాలి. దర్యాప్తు సంస్థలను పటిష్టం చేసి వాటి పనితీరును మెరుగు పర్చాలి. ఏ ఒక్క కేసులో అయినా నిజాలు రాబట్టగలిగి..ఏ ఒక్క రాజకీయ నేత అవినీతిని అయినా పట్టుకోగలిగితే ప్రజలు హర్షిస్తారు. కానీ రాజకీయాల కోసం దర్యాప్తు సంస్థలను దుర్వినియోగం చేస్తున్నారన్న రాజకీయ పార్టీల ఆరోపణలు ప్రజల్లో నాటుకుపోకుండా చూసుకోవాలి. యూపీఏ సర్కార్‌ను అట్టుడికించిన 2జి స్పెక్ట్రమ్ కుంభకోణంలో రూ. 1.76 లక్షల కోట్ల అవినీతి జరిగిందని అప్పట్లో ప్రచారం చేశారు. కాగ్ దీనిపై నివేదిక ఇచ్చింది. చివరకు అసలు కుంభకోణమే లేదని, ప్రభుత్వానికి నష్టం సంభవించలేదని సుప్రీంకోర్టు పర్యవేక్షణలో సిబిఐ నిర్వహించిన దర్యాప్తు తేల్చి చెప్పింది. ఇలా చేయడం దేశాన్ని, ప్రజలను తప్పుదోవ పట్టించడం తప్ప మరోటి కాదు. మోదీ సారథ్యంలోని బీజేపీ అవినీతిని ఒక ప్రచరా అంశంగా మార్చి ఎన్నికల్లో లబ్ది పొందేందుకు కుట్రలు చేస్తోందని రాజకీయ పార్టీలు బహిరగంగ విమర్శలు చేస్తున్నారు. ఒక అవినీతి గురించి న్యాయస్థానాలు తేల్చే లోపు వ్యక్తులకు, వ్యవస్థలకు తీరని నష్టం జరుగుతుందన్నది కూడా గమనించాలి. రాజకీయ లబ్ది చేకూరాక అవినీతి తెర మరుగున పడుతుందన్న వాదనలు ఉన్నాయి. తెలంగాణలో ఎమ్మెల్యేల కొనుగోలు అంటూ డ్రామాలకు తెరలేపారు. కవిత లిక్కర్ కుంభకోణం అంటూ ప్రచారం చేశారు. ఇదంతా ప్రజలను తప్పుదోవ పట్టించే యత్నాలు తప్ప మరోటి కాదు. నిజంగానే ఇందులో దమ్ము ఉంటే దర్యాప్తు సంస్థలు ఎందుకు నిజాలు వెలికి తీయడం లేదన్నది గమనించాలి. రాజకీయ నాయకుల అవినీతిని దర్యాప్తు సంస్థలు, న్యాయస్థానాలు నిష్పక్షపాతంగా శోధించి, విచారించిన సందర్భాలు లేవు. అనేక కేసులను పరిశీలిస్తే దేశంలో ఇప్పటి వరకు కేంద్ర దర్యాప్తు సంస్థలు ఎలా పని చేస్తున్నాయో చెప్పవచ్చు. యూపీఏ ప్రభుత్వాల హయాంలో అవినీతి కుంభకోణాలపై ఆరోపణలు గుప్పించి 2014లో అధికారంలోకి వచ్చిన నరేంద్రమోదీ ప్రభుత్వం గతంలో కంటే ఎక్కువగా దర్యాప్తు ఏజెన్సీలను ఉపయోగించుకుంటోంది. సిబిఐ,ఇడిలు చురుకుగా పనిచేస్తున్నాయి. కానీ ఒక్కటంటే ఒక్క కేసులో కూడా రాజకీయ నేతలకు శిక్షలు పడ్డ దాఖలాలు లేవు. ప్రాంతీయ పార్టీలను అణచివేసేందుకు దర్యాప్తు సంస్థలను దుర్వినియోగం చేస్తున్నారని ఆరోపణలున్నాయి. కేంద్రం అనుసరించిన వ్యూహాన్ని ఇప్పుడు ఎపిలోనూ కొనసాగిస్తున్నారని, దీనివెనక బిజెపి హస్తం ఉందని ప్రచారం సాగుతోంది. చంద్రబాబు అరెస్ట్ వెనక ఇలాంటి మతలబు ఉందని టిడిపి విమర్శిస్తోంది. నిజానికి సిఎం జగన్ కూడా వివిధ కేసుల్లో బెయిల్‌పై ఉన్నారు. 2019 ఎన్నికల ముందు తెలుగుదేశం అధినేత చంద్రబాబు నాయుడు ఎన్డీఏ నుంచి తప్పుకోవడంతో జగన్ నేతృత్వంలోని వైసీపీని గెలిపించడంలో బీజేపీ కీలక పాత్ర పోషించిందన్న విమర్శలు ఉన్నాయి. ఆ తరువాత వైసీపీతో అవగాహన ఏర్పర్చుకుని జగన్‌ను కాపాడుతూ వస్తోందన్నది బహిరంగ రహస్యం. గత నాలుగున్నర ఏళ్ల నుంచీ అదే సిబిఐ వివేకానంద రెడ్డి హత్యకేసులో ఏం సాధించిందో చూస్తూనే ఉన్నాం. ఇవన్నీ రానున్న సార్వత్రిక ఎన్నికలకు ముందు ప్రాంతీయ పార్టీలను బలహీనం చేయడమో, లేక తమ భావి ప్రణాళికలకు అనుగుణంగా దాసోహం చేసుకోవడమో లక్ష్యంగా మోదీ, షాలు పన్నిన వ్యూహరచనలో భాగమన్న విమర్శలను కొట్టిపారేయలేం. భవిష్యత్తులో ఈ దేశంలో ప్రాంతీయ పార్టీలు అనేవే ఉండరాదన్న ఆక్రోశం మోడీలో ఉందని మమతా బెనర్జీ, అరవింద్ కేజ్రీవాల్ లాంటివారు చేస్తున్న ఆరోపణలు ఆలోచించేవిగా ఉన్నాయి. రానున్న రోజుల్లో అన్ని ప్రాంతీయ పార్టీలను దేశ చిత్రపటం నుంచి నిర్మూలిస్తామని గతంలో బీజేపీ జాతీయ అధ్యక్షుడు జగత్ ప్రకాశ్ నడ్డా చేసిన ప్రకటన ఆషామాషీగా చేసిందనడానికి లేదు. 2024 సార్వత్రిక ఎన్నికల తర్వాత ప్రాంతీయ పార్టీల ప్రాబల్యం కేంద్రంలో అధికార స్థాపనలో కీలక పాత్ర పోషిస్తుందని తెలిసినందువల్లే ఆ పార్టీలను నిర్మూలిం చేందుకు, అదుపులో పెట్టుకునేందుకు బీజేపీ పన్నాగాలు పన్నుతుందని ఇండియా కూటమి ఆరోపిస్తూనే ఉంది. రాజకీయాల కోసం ఎప్పటికప్పుడు బిజెపి వ్యూహాలను అమలు చేస్తోంది. బిఆర్‌ఎస్‌తో పంచాయితీ పెట్టుకున్నట్లుగానే కనిపిస్తున్నా..ఇప్పుడు లోపాయకారిగా అవగాహనతో ముందుకు సాగుతూ కాంగ్రెస్‌ను దెబ్బతీసే యత్నాల్లో ఉంది. ప్రాంతీయ పార్టీలను దెబ్బతీయాలంటే విభజించి పాలించు వ్యూహాన్ని అమలు చేస్తోందన్న విమర్శలు ఉన్నాయి. అయితే ఎల్లవేళలా మోడీ, షాలే అధికారంలో ఉంటారనుకోవ డానికి లేదు. మహామహులు సైతం మట్టి కారిచారు. ఈ నిజాన్ని గమనించకపోతే వారు కూడా ఇలాంటి కేసులను భవిష్యత్‌లో ఎదుర్కోక తప్పదు.

## అహోబిలం లో కార్డన్ సర్చ్ ఆపరేషన్. 19 నాటు తుపాకులు స్వాధీనం ..... జిల్లా ఎస్పీ కె.రఘువీర్ రెడ్డి



-విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి అక్టోబర్ 31:- మంగళవారం తెల్లవారుజామున నంద్యాల జిల్లా ఎస్పీ .రఘువీర్ రెడ్డి వారి సూచనల మేరకు నంద్యాల అడిషనల్ ఎస్పీ జి.వెంకటరాముడు మరియు ఆళ్లగడ్డ సబ్ డివిజనల్ పోలీస్ ఆఫీసర్ వెంకటరామయ్య గారి పర్యవేక్షణలో ఆళ్లగడ్డ రూరల్ సీఐ పి .హనుమంతనాయక్ మరియు ఆళ్లగడ్డ రూరల్ ఎస్సై టి.నరసింహులు వారి సిబ్బంది ఆధ్వర్యంలో ఆళ్లగడ్డ రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలో గల అహోబిలం యందు కార్డన్ సర్చ్ ఆపరేషన్ నిర్వహించి గ్రామం చుట్టుముట్టి ఐదు పార్టీలుగా విడిపోయి తనిఖీలు నిర్వహించారు . ఇందులో భాగంగా ఒకరు పారిపోగ 18 మంది వ్యక్తులను ఆధుపులో తీసుకొని వారి నుండి 16 నాటు తుపాకులు మరియు 03 నాటు తుపాకులను ఉపయోగించే బ్యారెళ్ళను మొత్తం 19 తుపాకులను స్వాధీనం చేసుకున్నారు . వీరు అక్రమంగా మరియి ఎటువంటి లైసెన్స్ లేకుండా నాటు తుపాకులను కలిగి ఉన్నారని వారిని అరెస్టు చేసి ఆళ్లగడ్డ రూరల్ పోలీస్ స్టేషన్ లో కేసు నమోదు చేశారు ..ఈ కార్డన్ సర్చ్ ఆపరేషన్ లో ఆళ్లగడ్డ డీఎస్పీ .వెంకట రామయ్య, ఆళ్లగడ్డ రూరల్ సీఐ .హనుమంత నాయక్, ఆళ్లగడ్డ అర్బన్ సీఐ .రమేశ్ బాబు, సిరివెళ్ల సీఐ వంశీధర్, కోయిలకుంట్ల సీఐ రామాంజనేయులు మరియు ఆళ్లగడ్డ సబ్ డివిజన్ ఎస్సై లు మరియు సిబ్బందిని జిల్లా ఎస్పీ అభినందించడం జరిగినది.

## కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర జనరల్ సెక్రటరీగా డాక్టర్ చింతల మోహన్ రావు



విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి అక్టోబర్ 31:-కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర జనరల్ సెక్రటరీగా రెండవసారి నియామక పత్రాన్ని పీసీసీ అధ్యక్షుడు గిడుగు రుద్రరాజు, నంద్యాల జిల్లా అధ్యక్షుడు లక్ష్మీ నరసింహ యాదవ్ చేతుల మీదుగా విజయవాడలో నియామక పత్రాన్ని అందుకున్నారు. ఈ సందర్భంగా డాక్టర్ చింతల మోహన్ రావు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి కొరకు రాష్ట్రంలో , దేశంలో ఏ ప్రాంతంలోనైనా కష్టపడి పని చేయడానికి ఒక సైనికుడు లాగా ఉంటానని యువ నాయకులు రాహుల్ గాంధీ ప్రధానమంత్రినీ చేసి ఆ భారతదేశాన్ని భారత రాజ్యాంగాన్ని కాపాడడమే లక్ష్యంగా ఇందిరమ్మ రాజ్యం ఇంటింటా సౌభాగ్యం అనే నినాదంతో గడపగడపకు వెళ్లి ప్రతి వ్యక్తిని దేశవ్యాప్తంగా కలిసి కాంగ్రెస్ పార్టీ వల్ల మాత్రమే ఈ దేశంలో మత విద్వేషాలను రెచ్చగొట్టే వారికి తగిన బుద్ధి చెప్పగలమని ఈ దేశం అభివృద్ధి చెందాలి అని అంటే కాంగ్రెస్ పార్టీ రాబోయే ఎలక్షన్లలో గెలుపు ఈ దేశానికి అవసరమని యువత ఉద్యోగ అవకాశాలు కోల్పోయి కర్షకులు కార్మికులు, రైతులు చాలా రకాల ఇబ్బందులను తీరాలి అంటే ఈ దేశంలో కాంగ్రెస్ పార్టీ ఆవశ్యకత ఎంతైనా ఉంది అందువలన పార్టీ బలోపేతానికి తన వంతు కృషి చేస్తానని రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ చింతల మోహన్ రావు తెలిపారు.

## మచ్చలేని నాయకుడు చంద్రబాబు నాయుడు..

### టిడిపి ఎస్టీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెంకటరమణా నాయక్



విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి అక్టోబర్ 31 :-మాజీ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు 52 రోజుల నుండి అనేక ఇబ్బందులకు గురిచేసిన ఏపీ ప్రభుత్వం కు న్యాయస్థానం తగిన రీతిగా బుద్ధి చెప్పింది న్యాయం ఎప్పుడూ న్యాయంగా ఉండే వారి వైపే ఉంటుంది అన్న విషయం నేడు రుజువయింది. మచ్చలేని చంద్రుడిగా చంద్రబాబు నాయుడు గారు బయటికి రావడం చాలా సంతోషకరమైన విషయం ఇప్పటికైనా ప్రభుత్వం కక్షపూరిత పనులను మానేసి రాష్ట్ర అభివృద్ధి కోసం పని చేయాలని తెలుగుదేశం పార్టీ ఎస్టీ సెల్ ప్రధాన కార్యదర్శి వెంకటరమణ నాయక్ ప్రభుత్వాన్ని కోరారు. నంద్యాల పట్టణంలో కోర్టులు ఉండగా అక్కడే విచారించకుండా చంద్రబాబు నాయుడు గారికి ఇబ్బంది పెట్టాలన్న ఆలోచనతో ఏపీ పోలీస్ విజయవాడకు తీసుకెళ్లడం చూస్తా ఉంటే ఆంధ్రప్రదేశ్లో ఉన్నామా లేక చతిస్గఢ్లో ఉన్నామా అన్న అనుమానం కలుగుతుందనీ ఏ ప్రభుత్వమైనా వచ్చాక ఇలాంటి కక్షపూరిత పనులు చేసుకుంటూ పోతే రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని దెబ్బతీస్తుందని ఆయన ఆవేదాన్ని వ్యక్తం చేశారు. శుక్రవారం అర్ధరాత్రి నుంచి నేటి వరకు యావత్ ఆంధ్రప్రదేశ్ ప్రజలంతా టీవీలో ముందు కూర్చుని తమ ప్రియతమ నాయకునికి ఏమవుతుందో అన్న ఆలోచనతో ఉన్నారని న్యాయస్థానంపై నమ్మకంతో ఎక్కడ ఇలాంటి సంఘటన జరగకుండా తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు, అభిమానులు సహనాన్ని పాటించారాని అది మా ఆదినాయకుడు చంద్రబాబు నాయుడు కార్యకర్తలకు ,అభిమానులకు, నాయకులకు నేర్పించిన సిద్ధాంతమని ఆయన అన్నారు. తెలుగుదేశం పార్టీ కక్షపూరిత పనులు చేయాలనుకుంటే గతంలో అధికారంలో ఉన్నప్పుడు ఎన్నో చేయొచ్చని అలాంటి సిద్ధాంతాలు అలాంటి పనులు తెలుగుదేశం పార్టీ చేయదని ఆయన అన్నారు. ఆయనతో పాటు నంద్యాల టిడిపి ఎస్టి సెల్ పార్లమెంట్ ఇన్చార్జి కృష్ణా నాయక్ ,జయరాం నాయక్, రాముడు నాయక్ ,బాలగంగడు శ్రీరాం నాయక్ ,తిరుపతి నాయక్ ఈశ్వరయ్య తదితరులు పాల్గొన్నారు.

## జగనన్న ఆరోగ్య సురక్ష కు విశేష స్పందన

### శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డి ఎమ్మెల్యే



విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి అక్టోబర్ 31. - జగనన్న ఆరోగ్య సురక్ష కు విశేష స్పందన లభించిందని నంద్యాల ఎమ్మెల్యే శిల్పా రవి చంద్ర కిషోర్ రెడ్డి అన్నారు. మంగళవారం ఆత్మకూరు బస్టాండు వద్ద ఉన్న అర్బన్ హెల్త్ సెంటర్ వద్ద ఏర్పాటు చేసిన జగనన్న ఆరోగ్య సురక్ష క్యాంపును ఎమ్మెల్యే హెల్త్ ఆఫీసర్ డాక్టర్ అంకి రెడ్డి . కౌన్సిలర్లు సందర్శించారు. జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరంలో ఏర్పాటుచేసిన హెల్ప్ డెస్క్ స్పాట్ రిజిస్ట్రేషన్ ఐసిడిఎస్ శిబిరం. కేస్ షీట్ కౌంటర్. ల్యాబ్ టెస్టింగ్ కౌంటర్. మందుల పంపిణీ కౌంటర్లను పరిశీలించి రోగులకు అందిస్తున్న వైద్య సేవలపై ఆరాతీశారు. అనంతరం కంటి అద్దాలు పంపిణీ చేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ పేదలకు పక్కాగా నాణ్యమైన ఉచిత వైద్యం అందించడమే లక్ష్యంగా జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం అని అన్నారు. ప్రజలకు నాణ్యమైన వైద్యం అందించే ఉన్నతమైన ఆశయంతో దేశంలో ఎక్కడా లేని విధంగా సీఎం జగన్ ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన జగనన్న ఆరోగ్య సురక్ష వైద్యం అందరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు..

## కౌన్సిల్ సమావేశంలో కాంట్రాక్టర్లపై కౌన్సిలర్ల ఫిర్యాదు







విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి అక్టోబర్ 31:-నంద్యాల మున్సిపల్ కౌన్సిల్ సాధారణ సమావేశంమంగళవారం ఛైర్ పర్సన్ మహాబున్నిసా అధ్యక్షతన కమిషనర్ రవిచంద్రారెడ్డి ఆధ్వర్యంలో జరిగింది. సమావేశంలో అధికార, ప్రతిపక్ష పార్టీల కౌన్సిలర్లు కాంట్రాక్టర్లు వార్డుల్లో పనులు పూర్తి చేయడం లేదని ఛైర్ పర్సన్ మాబున్నిసాకు ఫిర్యాదు చేశారు. సమావేశంలో అజెండాలోని అంశాలను ఛైర్ పర్సన్ మాబున్నిసా ఆమోదం తెలిపారు. వార్డు సమస్యలపై కౌన్సిలర్లు అడిగిన సమస్యలను ఛైర్ పర్సన్ మాబున్నిసా, కమిషనర్ రవిచంద్రారెడ్డి సమస్యలను త్వరలో పరిష్కరిస్తామని సభలో తెలిపారు. కౌన్సిలర్ ఖండే శ్యామ్ సుందర్ లాల్ మాట్లాడుతూ ఎన్టీఆర్ కాంప్లెక్స్ లో ఉన్న సమస్యలను స్వయంగా పరిశీలించాలని చైర్ పర్సన్ మహాబున్నిసాను కోరారు. రోడ్డు పనులను కాంట్రాక్టర్లు పూర్తి చేయడం లేదన్నారు. అన్ని వార్డుల్లో పనులను వేగవంతంగా పూర్తి చేయాలని అధికారులను చైర్మన్ ఆదేశించారు. ఈ సమావేశంలో వైస్ చైర్మన్ లు గంగిశెట్టి శ్రీధర్, పాంషావలి, అసిస్టెంట్ కమిషనర్ వెంకటదాస్, ఎమ్ ఈఈ రమణ మూర్తి. డీఈలు జయబారత్ రెడ్డి. మదు కుమార్. శ్రీనివాస్ రెడ్డి. టౌన్ ప్లానింగ్ అధికారి నరసింహ. మూర్తి. ఆర్ ఓ కృష్ణ. శానిటేషన్ సూపరైజర్ లక్ష్మినారాయణ. శివ ప్రసాద్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మంగళవారం ను పురస్కరించుకొని శ్రీ సుంకులమ్మ అవ్వ కు ప్రత్యేక పూజలు.



ఎమ్మిగనూరు అక్టోబర్ 31 విభారె న్యూస్.పట్టణంలోని మెయిన్ బజార్ లో వెలిసిన శ్రీ సుంకులమ్మ అవ్వ దేవాలయంలో మంగళవారం ను పురస్కరిం చుకొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ప్రాతః కాలంలోనే అమ్మవారికి, అభిషేకం, అర్చన, అలంకరణ, ఆకు పూజ, నిమ్మకాయల మాల వేసి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అమ్మవారికి మహా మంగళహారతి నిర్వహించారు. అమ్మవారిని దర్శించుకోవడానికి భక్తులు తండోపతండాలుగా తరలివచ్చారు. భక్తులు అమ్మవారిని దర్శించుకుని తీర్థప్రసాదాలను స్వీకరించి అమ్మవారి కృపకు పాత్రులు అయ్యారు.

## ఆళ్లగడ్డలో జాతీయ ఐక్యత దినోత్సవం వేడుకలు



ఆళ్లగడ్డ ప్రతినిధి అక్టోబర్ 31 విభారె న్యూస్ : ఆళ్లగడ్డ పట్టణంలో మంగళవారం జాతీయ ఐక్యత దినోత్సవం పురస్కరించుకొని భారతరత్న ఉక్కుమనిషి భారత తొలి ఉప ప్రధాని సర్దార్ వల్లభాయ్ పటేల్ 148వ జయంతి వేడుకలు అపుస్మ నంద్యాల డివిజన్ అధ్యక్షులు టి అమిర్ భాష ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. ఆళ్లగడ్డ టౌన్ లోని ప్రజ్ఞ డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపాల్ ఎం శివరామిరెడ్డి ఆధ్వర్యంలో ఉపాధ్యాయ బృందం, విద్యార్థి బృందం అరుణోదయ స్కూల్ హెచ్ఎం ఇమామ్ హుస్సేన్ తో కలిసి సర్దార్ వల్లభాయ్ పటేల్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా భారత్ మాతాకీ జై, భారత్ సర్దార్ వల్లభాయ్ పటేల్ కి జై, వందేమాతరం అంటూ నినాదాలతో ఘనమైన నివాళి అర్పించారు.

## భర్త సస్పెండ్‌తో భార్య రాజీనామా

కామారెడ్డి,అక్టోబర్31 : ముఖ్యమంత్రి కేసీఆర్ పోటీ చేస్తున్న కామారెడ్డిలో బీఆర్ఎస్ షాక్ తగిలింది. కామారెడ్డి మున్సిపల్ వైస్ చైర్మన్ గడ్డం ఇందు ప్రియ బీఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేశారు. సోమవారం ఆమె భర్త చంద్రశేఖర్ రెడ్డిని పార్టీ నుండి అధిష్టానం సస్పెండ్ చేసిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో ఇందు ప్రియ కూడా బీఆర్ఎస్‌కు గుడ్‌బై చెప్పేసింది. రాజీనామాను పార్టీ జిల్లా అధ్యక్షుడు ముజీబొద్దీన్‌కు అందజేశారు. బీఆర్ఎస్‌కు టాటా చెప్పిన ఇందు ప్రియ, ఆమె భర్త చంద్రశేఖర్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. హైదరాబాద్‌లో పీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి సమక్షంలో మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ దంపతులు ఇందుప్రియ, చంద్రశేఖర్ రెడ్డి, కౌన్సిలర్ వంశీ, పలువురు యువకులు హస్తం కండువా కప్పుకున్నారు.

# నికర జలాల కేటాయింపు విషయంలో అలసత్వం చేస్తే నీటి యుద్ధాలు తప్పవు



## మాట్లాడుతున్న గంగుల ప్రతాప్ రెడ్డి

### సీమ నీటి కష్టాల విషయంలో స్పందన కరువైంది
### గ్రేటర్ రాయలసీమ జిల్లాలకు 350 టి ఎం సి ల నీటిని కేటాయించాలి
### హెచ్చరించిన మాజీ ఎంపీ గంగుల ప్రతాపరెడ్డి

ఆళ్లగడ్డ ప్రతినిధి అక్టోబర్ 31 విభారె న్యూస్ :- రాయలసీమ నీటి కష్టాల విషయంలో స్పందన కరువైందని, కరువు పై మాట్లాడేవారు ఎవరూ లేరని మాజీ పార్లమెంటు సభ్యులు గంగుల ప్రతాపరెడ్డి అన్నారు. మంగళవారం ఆళ్లగడ్డలోని తన కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ ప్రస్తుతం రైతాంగం తీవ్ర ఆందోళన ఉందని, వర్షాలు లేకపోవడంతో సాగునీటికి కష్టాలు మొదలయ్యాయన్నారు. ఈ సమస్యపై, రాయలసీమ కరువు పై మొక్కుబడిగా ప్రకటనలు చేస్తున్నారే తప్ప పరిష్కారం కొరకు కృషి చేసే వారే లేరన్నారు. ఆనాడు పోరాటాలు చేసి మన ప్రాంతానికి కాలువలు తీసుకొని రావడం జరిగింది అని ఆయన అన్నారు. కృష్ణాజిల్లాలపై మన వంతు వాటా తేల్చాలని ఆయన డిమాండ్ చేశారు. గత ప్రభుత్వం వాటా విషయంలో స్పందించలేదని, ప్రస్తుత ప్రభుత్వమైన స్పందిస్తే బాగుంటుందని నేను కోరుకుంటున్నాను అన్నారు. రాష్ట్ర విభజన సమయంలో 800 టిఎంసిల కృష్ణ నీటిని, 512 టి ఎంసిలు ఆంధ్రప్రదేశ్ కు, 298 టీఎంసీల నీటిని తెలంగాణకు కేటాయించడం జరిగిందన్నారు. గ్రేటర్ రాయలసీమ లోని ఆరు జిల్లాలకు ఈ 512 టీఎంసీల నీటిలో వాటా ఎంత అని గత టిడిపి ప్రభుత్వం తేల్చి చెప్పలేదన్నారు. ప్రస్తుత ప్రభుత్వం అయినా జీవో జారీ చేసి స్పష్టత ఇవ్వాలన్నారు. గ్రేటర్ రాయలసీమ పరిధిలోని ఆరు జిల్లాలలో రెండున్నర కోట్ల జనాభాకు సంబంధించిన నీటి విషయంలో నేను ప్రస్తావిస్తున్నానన్నారు. శ్రీశైలం కింద గుంటూరు, కృష్ణా జిల్లాలో ఉన్నాయని వారికి నాగార్జునసాగర్, కృష్ణా బ్యారేజీ , పులిచింతల తో పాటు పట్టిసీమ జలాలను కూడా వాడుకునే అవకాశం ఉందన్నారు. మనకు మాత్రం కేవలం శ్రీశైలం ద్వారా వచ్చే మీరు మాత్రమేవాడుకునే అవకాశం ఉందన్నారు. 512 టీఎంసీలలో 350 టీఎంసీల నీటిని గ్రేటర్ రాయలసీమకు కేటాయించే విధంగా నిర్ణయం తీసుకోవాలని తాత్సారం చేస్తే సమస్య తీవ్రతరం అవుతుందని, భవిష్యత్తులో నీటి యుద్ధాలు తప్పవని హెచ్చరించారు. రాజకీయ కారణాలతో జాప్యం చేయడం తగదన్నారు. తెలుగు గంగ, కెసి కెనాల్, ఎస్ఆర్బిసి, హంద్రీనీవా, గాలేరు నగరి, వెలిగొండ ప్రాజెక్టు తెలుగు గంగ కాల్వ ద్వారా చెన్నైకి వెళ్లే నీరు మన దగ్గర నుండే వెళ్లాలని అందుకోసం 350 టీఎంసీల నీటిని కేటాయించాలని ఈ ప్రాంతానికి ఉన్న హక్కుగా నేను మాట్లాడుతున్నానన్నారు. 2001లోనే బిజెపి విశాఖలో జరిగిన ప్లీనరీలో పోలవరం పూర్తయితే గోదావరి జిల్లాలను కృష్ణకు మల్లించి సేవ్ అయినా నీటిని రాయలసీమకు వాడుకునేలా తీర్మానం చేసిందన్నారు. ప్రధానమంత్రి తెలంగాణ ఎన్నికలను పురస్కరించుకొని మహబూబ్ నగర్ కు వచ్చిన సందర్భంగా కృష్ణాజిల్లాలపై ట్రిబ్యునల్ ఏర్పాటు చేస్తున్నామని సభలో చెప్పడం దానికి అనుగుణంగా క్యాబినెట్లో తీర్మానం చేసి జీవో ఇచ్చారన్నారు. ప్రధాని మోడీ లాంటివాళ్ళు తొందరపడ్డారేమోనని నాకు బాధ అనిపించిందన్నారు. రాజకీయ అవసరాల కోసం స్పందించినట్లుగా నాకు అనిపించిందన్నారు. ప్రధానమంత్రి సంఘటనపై లోకల్ బిజెపి నాయకులు స్పందించకపోవడం విచారకరమన్నారు. 350 టీఎంసీల నీటిని గ్రేటర్ రాయలసీమ జిల్లాలకు వాడుకునే విధంగా రాష్ట్ర ప్రభుత్వం జీవో జారీ చేయాలని ముఖ్యమంత్రి వైయస్ జగన్ ను తాను డిమాండ్ చేస్తున్నానన్నారు. భవిష్యత్తులో నీటి ఇబ్బందులు రాకుండా ఉండాలంటే వెంటనే ప్రభుత్వం నిర్ణయం తీసుకోవాలని మాజీ పార్లమెంటు సభ్యులు గంగుల ప్రతాపరెడ్డి అన్నారు.

## మున్సిపాలిటీలో నెలకొన్న సమస్యల పరిష్కారానికి కృషి



మాట్లాడుతున్న కమిషనర్ రమేష్ బాబు

ఆళ్లగడ్డ ప్రతినిధి అక్టోబర్ 31 విభారె న్యూస్ :- మున్సిపాలిటీ పరిధిలో నెలకొన్న సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నామని కమిషనర్ రమేష్ బాబు అన్నారు. స్థానిక మున్సిపల్ కార్యాలయంలో మంగళవారం కౌన్సిల్ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా అధికారులు అజెండాలోని అంశాలను చదివి వినిపించారు. అనంతరం చైర్మన్ రామలింగారెడ్డి మాట్లాడుతూ స్టార్ట్ ఆఫ్ గ్రాండ్స్ కింద పది సంవత్సరాల క్రితం రూ.50 లక్షలు వచ్చాయని ఇంతవరకు పురపాలక నూతన భవనం నిర్మించలేక పోయామన్నారు. అలాగే కోట్లాది రూపాయల నిధులతో రహదారులు, మురుగు కాలువలు నిర్మించారని అయినా ఇంకా కొన్ని సమస్యలను పరిష్కరించాల్సి ఉందన్నారు. ముఖ్యంగా మున్సిపాలిటీ కార్యాలయం నుంచి సిఎస్ఐ చర్చి వరకు డివైడర్లతో కూడిన రహదారి నిర్మించాల్సి ఉందన్నారు. కౌన్సిలర్ వరాలు మాట్లాడుతూ తమ వార్డులో కనీసం మురుగు కాలువలు నిర్మించలేకపోతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. టిడిపి కౌన్సిలర్ హుస్సేన్ భాష మాట్లాడుతూ పట్టణంలో ఆక్రమణలు ఎక్కువయ్యాయని, అలాగే అక్రమంగా గేట్లు వసూలు చేస్తున్నారని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ మరియమ్మ తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరాగాంధీ సేవలు మరువలేనివి



పెద్దకుబూరుఅక్టోబరు 31(విభారె న్యూస్ ) పెద్దకడుబూరు మండలంలో ఇందిరాగాంధీ వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారుభారత దేశతొలిమహిళాప్రధానిగాఇందిరాగాంధీసేవలు ఎన్నటికీ మరువలేని వని కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి కురువ గుడిసె నరశింహులు, మండల నేతలు జోసఫ్ స్పష్టం చేశారు. మంగళవారం పెద్దకడబూరు లోని ఏపీయుడబ్ల్యూజే ప్రెస్ క్లబ్ నందు ఇందిరాగాంధీ వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఇందిరమ్మ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. పేదల సంక్షేమానికి ఇందిరమ్మ ప్రధానిగా ఎంతో కృషి చేశారని కొనియాడారు

## ఇప్పుడే ఆట మొదలైంది : పరిటాల శ్రీరామ్

అనంతపురం,అక్టోబర్31 ):టీడీపీ అధినేత చంద్రబాబుకు బెయిల్ రావడంతో జిల్లా వ్యాప్తంగా టీడీపీ శ్రేణులు సంబరాలు చేసుకుంటున్నారు. మాజీ మంత్రి పరిటాల సునీత ఇంటి వద్ద సంబరాలు అంబరాన్నంటాయి. పరిటాల శ్రీరామ్ ఆధ్వర్యంలో నాయకులు బాణాసంచా కాల్చి ఆనందం పంచుకున్నారు. ఈ సందర్భంగా పరిటాల శ్రీరామ్ మాట్లాడుతూ.. వైసీపీ నాయకులకు అసలు సినిమా ఇప్పుడు ప్రారంభమైందన్నారు. ఇన్ని రోజులు ఇష్టానుసారం మాట్లాడిన నాయకులు ఇక జాగ్రత్త అంటూ హెచ్చరించారు. చంద్రబాబు నాయుడు ఒక్కసారి జనంలోకి వచ్చారంటే వైసీపీ పతనం ప్రారంభమైనట్టే అని అన్నారు. 50 రోజులకు పైగా ప్రతి వ్యక్తి చంద్రబాబు ఎప్పుడు బయటికి వస్తారు అన్నట్లు ఆశగా ఎదురు చూశారన్నారు. ఈరోజు ప్రతి ఇంట్లో పండుగ వాతావరణం కనిపిస్తోందని తెలిపారు. ఒక వ్యక్తి కోసం ఇంతగా పరితపించిన సందర్భాలు గతంలో ఎప్పుడూ చూడలేదన్నారు. ఆయన ప్రజల గుండెల్లో ఎంత ప్రజలమైన స్థానాన్ని ఏర్పరచుకున్నారో ఇప్పుడు అర్థమవుతోందని తెలిపారు. ఇక నుంచి ఆట మొదలవుతుంది.. అంతా చూడండి అంటూ పరిటాల శ్రీరామ్ వ్యాఖ్యలు చేశారు.



# వలసలు వద్దు ఉపాధి పనులు ముద్దు ఎపీఓ రామన్న

### ఉపాధి నేటి నుండి ప్రారంభిచండి
### పిల్డ్ టేక్నికల్ అసిస్టేంట్లకు అదేశాలు



పెద్దకడుబూరు అక్టబరు 31 ( విభారె న్యూస్) పెద్దకడుబూరు మండలంలో ఎంపీడీఓ అఫీస్ నందు సమావేశము ఉపాది సిబ్బంది ఎడిపి లోకేశ్వర్ మాట్లాడుతు ఉపాధి కూలీలకు తెలియ జేయడమేమనగా వలసలు పోవద్దు అన్ని గ్రామాలలో రేపటినుండి పనులు పెట్టడానికి సిద్ధంగా ఉన్నాము, ప్రతి టెక్నికల్ అసిస్టెంట్,ప్రతి ఫీల్డ్ అసిస్టెంట్ కు, ఆదేశాలు ఇవ్వడం జరిగింది. కావున దయచేసి ఎవరు వలసలు పోకుండా ఉపాధి పనులకు రావాలి అని ప్రతి ఒక్కరిని కోరుతున్నాం మొబైల్ ద్వారా హాజరు పంపించే విధానం ఉంది కాబట్టి, కచ్చితంగా గడ్డపారలు చెలికపారలు గంపలు తీసుకొని పనికిరావాలి, ఎవరినీళ్లు వారే తెచ్చుకోవాలి పని మొదలు పెట్టేముందు ఒక ఫోటో అప్లోడ్ చేయాలి, మరలా నాలుగు గంటల తర్వాత పని పూర్తి అయిన తర్వాత రెండవ ఫోటో అప్లోడ్ చేయాలి, అప్పుడే పేమెంటు వస్తుంది. ఈ విషయం ప్రతి ఉపాధి కూలీ అర్థం చేసుకోవాలి. అందులో భాగంగాలే "వలసలువద్దు ఉపాధి ముద్దు" అంటూ ఎపడి, లోకేశ్వర్ గారు పెద్దకడుబూరు, కంబాలదిన్నె, జాలవాడి గ్రామాలను, సందర్శించి ఉపాధి సిబ్బందితో ఎంపీడీఓ ఆఫీసులో మీటింగ్ పెట్టుకోవడం జరిగింది.

# విజయనగరం జిల్లా రైలు ప్రమాదంపై సందేహాలెన్నో




అమరావతి, అక్టోబర్ 31 విజయనగరం జిల్లాలో జరిగిన రైలు ప్రమాదంపై అనేక సందే హాలు ఉన్నాయి. ఈ ప్రమాదానికి కారణం సిగ్నలింగ్ వ్యవస్థలో సాంకేతిక లోపమా, మానవ తప్పి దమా అనేది ప్రశ్నార్థకంగా మారింది. ఒకే ట్రాక్పై రెండు రైళ్లు ఒకదాని వెనుక మరొకటి ప్రయాణిం చే సమయంలో ముందు వెళ్లే రైలు పట్టాలు తప్పినా, ఆగిపోయినా వెనుక వచ్చే రైలు ఆగిపోయేలా సిగ్నలింగ్ వ్యవస్థ పని చేయాలి. రైలు వేగం గంటకు 10, 15 కిలోమీటర్లకు పరిమితం కావాలి. విశా ఖపట్నం నుంచి పలాస వెళ్లే ప్యాసింజర్ నెమ్మదిగా వెళ్లినా వెనుక వచ్చిన రాయగడ ప్యాసింజర్ అధిక వేగంతో వచ్చి ఢీకొట్టడంతోనే పెనుప్రమాదం జరిగింది. ప్రమాదం జరిగిన కంటకాపల్లి- అలమండ మార్గంలో ఆటోమేటిక్ సిగ్నలింగ్ వ్యవస్థ ఉంది. దీంతో ఒకే ట్రాక్లో రెండు రైళ్లు ఒకదాని వెనుక మరోటి ప్రయాణం చేయవచ్చు. అయితే మధ్యలో ఉండే సిగ్నళ్లు సక్రమంగా పనిచేసి, లోకోపైలట్లు వాటిని గమనిస్తూ రైళ్లను నడిపితేనే సురక్షిత ప్రయాణం సాధ్యమవుతుంది. పలాస ప్యాసింజర్ కంటకాపల్లి దాటిన తర్వాత సాంకేతిక లోపంతో మిడిల్ లైన్ లో ఆగిపోయింది. అప్పటికే గ్రీన్సిగ్నల్ రావడంతో రాయగడ ప్యాసింజర్ కంటకాపల్లి స్టేషన్ దాటి వచ్చేసి, ఆగి ఉన్న పలాస ప్యాసింజర్ను వెనుక నుంచి ఢీకొట్టింది. ముందు వెళుతు న్న రైలు ఆగి పోతే మధ్యలో సిగ్నళ్లు రెడ్ లైట్లోకి మారిపోవాలి. అలాంటప్పుడు వెనుక వచ్చే రైలు లోకోపైలట్ బండిని ఆపాలి. సిగ్నళ్లలో గందరగోళం ఉంటే రైలు వేగాన్ని గంటకు 10- 15కి.మీ.కి పరిమితం చే యాలి. కానీ ప్రమాద సమయంలో రాయగడ ప్యాసింజర్ వేగం గంటకు 60 కి.మీ.గా డేటాలాగర్లో నమోదైంది. రాయగడ లోకో పైలట్ ముందు పలాస ప్యాసింజర్ ఉన్న విషయాన్ని కేవలం 70 మీటర్ల దూరంలో గుర్తించారని, ఆ తర్వాత బండిని ఆపేందుకు ప్రయత్నించినా సాధ్యం కాలేదని సమాచారం.ఇక టోమేటిక్ సిగ్నల్ విధానం కూడా ప్రమాదాన్ని ఆపలేకపోయింది. కొంతకాలంగా పలు మార్గాల్లో ఆటోమేటిక్ బ్లాక్ సిస్టమ్ అమలు చేస్తున్నారు. ఇందులో రెండు స్టేషన్ల మధ్య సగటున 1- 1.5 కి.మీ. దూరానికి ఒకటి చొప్పున ఆటోమేటిక్ సిగ్నల్ పోస్ట్ ఉంటుంది. ఓ సిగ్నల్ పోస్ట్ దాటి రైలు వెళ్లాక, వెనుక సిగ్నల్ పోస్ట్ వద్ద మరో రైలుకు గ్రీన్ సిగ్నల్ లభిస్తుంది. ప్రమాదం జరిగిన కొత్తవలస- విజయనగరం మార్గంలో ఈ విధానమే ఉంది. రైళ్ల రాకపోకలకు నాలుగు రకాల సిగ్నల్స్ ద్వారా లోకో పైలెట్కు సమాచారం చేరుతుంది. ఎరుపు సిగ్నల్ ఉంటే పూర్తిగా ఆగిపోవాలి. గ్రీన్ సిగ్నల్ ఉంటే రైలు ఆగకుండా వెళ్లిపోవచ్చు. ఒక పసుపు (ఎల్లో) లైట్తో సిగ్నల్ ఉంటే.. అప్రమత్తంగా ఉండాలని, తర్వాత సిగ్నల్లో రెడ్, గ్రీన్ సిగ్నల్స్లో ఏదైనా ఉండొచ్చు జాగ్రత్త అని హెచ్చరికగా పరిగణిస్తారు. ఇలాంటప్పుడు రైలు గంటకు 10-15 కి.మీ.లోపు వేగంతోనే వెళ్లాలి. రెండు పసుపు లైట్లతో సిగ్నల్ ఉంటే.. తర్వాత పోస్టులో రెడ్ సిగ్నల్ ఉంటుందని హెచ్చరిక. అప్పుడు రైలు వేగాన్ని పూర్తిగా నియంత్రించాలి తాజా ప్రమాదం లో పలాస ప్యాసింజర్ ఒక్క పసుపు లైట్ సిగ్నల్ చూసి నెమ్మదిగా వెళ్లి, తర్వాత సిగ్నల్కు దగ్గరలో నిలిచిపోయింది. అదే సమయంలో వెనుక రాయగడ ప్యాసింజర్ ఎందుకు వేగంగా వచ్చింది? సిగ్నలింగ్లో సాంకేతిక లోపంతో గ్రీన్ చూపించిందా? లేక డబుల్ ఎల్లో సిగ్నల్ను లోకో పైలెట్ గమనించలేదా? అందుకే వేగ నియంత్రణ పాటించలేదా? అనే అంశాలు తేలాల్సి ఉంది. ఇక, ప్రమాదం జరిగిన కంటకాపల్లి- అలమండ స్టేషన్ల పరిధిలో మూడు లైన్లు ఉన్నాయి. వాటిలో ఎక్కడా క్రాసింగ్స్ కూడా లేవు. ఈ మధ్యలో రెండు ఆటోమేటిక్ సిగ్నల్ పోస్టుల్లో ఆదివారం ఉద యం నుంచి బ్లాంక్స్ వస్తున్నట్లు గుర్తించారు. దీంతో కంటకాపల్లి స్టేషన్ మాస్టర్ వీహెచ్ఎఫ్ సెట్ ద్వారా అటుగా వెళ్లే రైళ్లను అప్రమత్తం చేస్తున్నారు. పలాస ప్యాసింజర్ లోకో పైలెట్, గార్డ్నూ అలాగే అప్రమత్తం చేయడం వల్లే రైలు నెమ్మదిగా వెళ్లిందని తెలిసింది. మరి వెనుక రాయగడ ప్యాసింజర్ వేగంగా ఎలా వెళ్లిందనేది అంతు చిక్కడం లేదు. ఈ సందేహాలన్నీ సమగ్ర దర్యాప్తుతో మాత్రమే నివృత్తి కాగలవు.

# మద్దతుగా నిలిచిన వారందరికి కృతజ్ఞతలు

### జీవితంలో ఏ తప్పూ చేయలేదు...చేయబోను
### అభిమానం చాటిన వారందరికీ రుణపడి ఉంటా
### జైలువద్ద చంద్రబాబు భావోద్వేగ ప్రసంగం

రాజమండ్రి,అక్టోబర్31 రాజమహేంద్రవరం సెంట్రల్ జైలు నుంచి విడుదల అయిన అనంతరం చంద్రబాబు నాయుడు మాట్లాడుతూ..తనకోసం కష్టపడ్డ తెలుగు రాష్ట్రాల ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ 52 రోజులుగా ప్రజలు తనకు అండగా నిలిచారని అది మరచిపోలేనని చెప్పుకొచ్చారు. తాను కష్టకాలంలో ఉన్నప్పుడు తనకు, తన కుటుంబానికి అండగా ఉండటంతోపాటు తన విడుదలకు ప్రత్యేక పూజలు, అనేక కార్యక్రమాలు చేపట్టినందుకు కృతజ్ఞతలు తెలిపారు. తనకు అండగా నిలిచిన ప్రతీ ఒక్కరికీ జీవితాంతం తోడుగా ఉంటానని అన్నారు. నాడు తాను చేసిన మంచి పనులను ప్రజల్లోకి తీసుకువెళ్లేలా చాలా మంది రోడ్డుమీదకు వచ్చి సంఘీభావం తెలిపారని చంద్రబాబు చెప్పుకొచ్చారు. ప్రపంచం మెత్తం తాను చేసిన అభివృద్ధిని, విధానాలను తెలియజేస్తూ ప్రజలకు వివరించారని అన్నారు. ఈ కార్యక్రమాలతో తన జీవితం ధన్యమైందని అన్నారు. 45 ఏళ్ల రాజకీయ జీవితంలో తాను ఏతప్పు చేయలేదని.. చేయ బోనని.. చేసినా ఉపేక్షించినా సహించను అని చంద్రబాబు నాయుడు వెల్లడించారు. ఏ తప్పు చేయక పోవడమే తన నిబద్దత అని చెప్పుకొచ్చారు. సంఘీభావం తెలిపిన అన్ని రాజకీయ పార్టీలకు చంద్రబాబు కృతజ్ఞతలు తెలిపారు. పార్టీలు, నాయకులు తనకు సహకరించారని వారందరికీ మనస్ఫూర్తిగా అభినంద నలు తెలియజేశారు. జనసేన అధినేత పవన్ కల్యాణ్కు మనస్ఫూర్తిగా అభినందనలు తెలియజేశారు. సీపీఐ,సీపీఎం, బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలోని కొందరు సంఘీభావం ప్రకటించారని వారందరికీ చంద్రబాబు ధన్యవాదాలు తెలిపారు. హైదరాబాద్లో ఐటీ ఉద్యోగులు కూడా మొన్న సంఘీభావం తెలిపారు. నేను చేపట్టిన విధానాల వల్ల లబ్ధి పొందినవారంతా మద్దతిచ్చారని సంతోషం వ్యక్తం చేశారు. చంద్రబాబు సాయంత్రం 4 గంటలకు రాజమహేంద్రవరం సెంట్రల్ జైలు నుంచి విడుదల అయ్యారు. ఈ సందర్భంగా చంద్రబాబు నాయుడుకు భార్య నారా భువనేశ్వరి, కుమారుడు నారా లోకేశ్, కోడలు నారా బ్రాహ్మణి, మనవడు దేవాన్ష్, నందమూరి బాలకృష్ణలు చంద్రబాబు నాయుడుకు ఎదురెల్లి స్వాగతం పలికారు. చంద్రబాబు నాయుడుకు కుటుంబ సభ్యులతోపాటు టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు అచ్చెన్నాయుడు, నిమ్మకాయల చినరాజప్ప, గోరంట్ల బుచ్చయ్య చౌదరి,ఆదిరెడ్డి అప్పారావు, ఆదిరెడ్డి వాసుతోపాటు మరికొంతమంది టీడీపీ నేతలు అక్కడకు చేరుకున్నారు. మరోవైపు రాష్ట్రవ్యాప్తంగా టీడీపీ అభిమానులు, నేతలు రాజమహేంద్రవరం సెంట్రల్ జైలు ప్రధాన గేటు వద్దకు తరలి రావడంతో అక్కడ సందడి నెలకొంది. ఇకపోతే చంద్రబాబు నాయుడు రాజమహేంద్రవరం సెంట్రల్ జైలు నుంచి ప్రధాన గేటు వరకు కాలినడకన చేరుకున్నారు. అనంతరం అక్కడ నుంచి ఎన్ఎస్జీ వాహనం వద్దకు చేరుకున్నారు.



# కోసిగి ఆసుపత్రిలో హాల్ చల్ చేసిన స్నేక్





కోసిగి,అక్టోబర్ 31 (విభారె న్యూస్) మండల కేంద్రమైన కోసిగి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మంగళవారం నాడు మధ్యాహ్నం స్నేక్ హాల్ చల్ చేసింది. గర్భిణీ స్త్రీలు, బాలింతలు పైన ఉన్న డెలివరీ వార్డ్ కు ఎక్కే చోట అత్యంత విష పురితమైన కట్లపాము మాటు వేసుకొని కాటు వేయడానికి సిద్ధంగా ఉంది.అయితే మండల పరిధిలోని జమ్మలదీన్నే గ్రామానికి చెందిన ఆశ వర్కర్ మహేంద్రమ్మ తన భర్త ఏసేపు తో కలసి ఆసుపత్రి లో డెలివరీ అయిన వారి బంధువులైన ఎస్తేరమ్మను చూడడానికని వచ్చింది.పైన ఉన్న డెలివరీ వార్డుకు ఎక్కే క్రమంలో రెప్ప పాటులో పాము కాటు నుండి తప్పించు కున్నట్లు తెలిసింది.వెంటనే గమనించి ఆశావర్కర్ భర్త ఏసేపు ఆపామును చంపి వేయడం జరిగింది.కాగా ప్రభుత్వం ఒక వైపు లక్షల రుపాయలు వెచ్చించి ఆసుపత్రిలను ఆధునీకరింస్తుంటే ఇంకా ఇలాంటి సంఘటనలు జరుగుతుండటం దరదుష్టకరమని ప్రజలు అంటున్నారు. కోసిగి ఆసుపత్రిని సైతం దాదాపు 60 లక్షల రూపాయలతో ఆధునీకరించారు.అయితే ఆసుపత్రి నిర్వహణ లోపం వల్ల అపరిశుభ్రత కు నిలయంగా మారిందని. ఎక్కడ చూసినా దుర్వాసన వస్తుందని రోగులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఆసుపత్రి అపరిశుభ్రంగా ఉనందువల్లనే ఇలా ప్రమాదకర పాములు లోపలికి చొరబడుతున్నట్లు రోగులు,గ్రామస్తులు ఆరోపిస్తున్నారు.

## అభివృద్ధి పనులకు శ్రీకారం





ఎమ్మిగనూరు టౌన్, అక్టోబర్ 31 విభారె న్యూస్:-పట్టణంలో 14వ వార్డుల నందు మంగళవారం వైసీపీ సీనియర్ నాయకులు ఎర్రకోట జగన్మోహన్ రెడ్డి అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారు . రూ14 లక్షల వ్యయంతో వార్డు నందు సిసి రోడ్ల నిర్మాణానికి భూమి పూజ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణంలో తాగినీటి పైపులు, డ్రైనేజీ నిర్మాణాలు, సిసి రోడ్లు పనులు చేపట్టడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ డాక్టర్ రఘు, వైస్ చైర్మన్ నజీరా అహ్మద్,వార్డ్ కౌన్సిలర్, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## నేడు సంకట హర చతుర్థి సందర్భంగా మహా గణపతి హోమం

కర్నూలు జిల్లా ప్రతినిధి అక్టోబర్ 31 విభారె న్యూస్.01-11-2023 బుధవారం సంకటహర చతుర్థి.ఉదయం 07 గంటల నుండి అభిషేకాలు జరుగును.9:30 గంటలకు మహా గణపతి హోమం జరుగును.సాయంకాలం 6:00 గంటలకు సంకటహర చతుర్థి వ్రతం జరుగును.అభిషేకం - 200/-మహా గణపతి హోమం - 2500/-సంకటహర చతుర్థి వ్రతం - 200/-హోమం సంకల్పం - 116/-సంప్రదించవలసిన ఫోన్ నెంబర్లుప్రహ్లాద శర్మ8985806794దేవాలయం ఫోన్ పే గూగుల్ పే నెంబరు:8896123777.

## హక్కుల సాధనకై ఐక్యంగా పోరాడుదాం...ఏ.ఐ.టి.యు.సి

ఎమ్మిగనూరు టౌన్, అక్టోబర్ 31 విభారె న్యూస్:-కార్మిక,ఉద్యోగుల హక్కుల సాధనకై ఐక్యంగా పోరాదామని ఏఐటీయూసీ తాలూకా అధ్యక్ష, కార్యదర్శులు వీరేష్ ,తిమ్మగురుడు పిలుపునిచ్చారు. పార్టీ 104వ ఆవిర్భావం సందర్భంగా పట్టణంలోని పలు ప్రాంతాలలో పార్టీ జెండాలను ఆవిష్కరించారు. అనంతరం స్థానిక పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ పాలకుల నూతన ఆర్థిక, పారిశ్రామిక విధానాల వల్ల కార్మిక, ఉద్యోగస్తుల హక్కులకు భంగం వాటిల్లుతోందన్నారు. హక్కుల సాధనకై పోరాడదామని పిలుపునిచ్చారు.ప్రస్తుత ప్రభుత్వాలు ఉద్యోగాలు భర్తీ చేయక ఔట్సోర్సింగ్ విధానాల ద్వారా శ్రమ దోపిడీకి పాల్పడుతున్నారని విమర్శించారు. ఈ కార్యక్రమంలో ఆటో డ్రైవర్ల సంఘం,కార్మిక సంఘాలు, అంబులెన్స్ డ్రైవర్లు పాల్గొన్నారు.



# గడప గడపకు వచ్చే వైసీపీ నేతల్ని నిలదీయండి:-టీడీపీ

గోనెగండ్ల అక్టోబర్ 31 విభారె న్యూస్ ప్రతినిధి :-"గోనెగండ్ల మండల కేంద్రమైన గోనెగండ్లలో గడప గడప కార్యక్రమంలో పాల్గొనే వైసీపీ నాయకులను ప్రజలు తమ వీధుల్లో వున్నా సమస్యలపైనా నిలదీయాలని టీడీపీ యూత్ మండల అధ్యక్షులు రంగస్వామినాయుడు,మండల మైనారిటీ నాయకుడు నూరహమ్మద్,టౌన్ మైనారిటీ అధ్యక్షులు రాంపురం రంజాన్,వార్డు మెంబర్ పూజారి రంగస్వామి,మండల మైనారిటీ నాయకుడు భరతం రహంతుల్లా,టీడీపీ మండల యూత్ ప్రధాన కార్యదర్శి పూజారి లక్ష్మీకాంత్ స్వామి అన్నారు.టీడీపీ ఉపాధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనాగేశ్వరరెడ్డి ఆదేశాల మేరకు వారు మాట్లాడుతూ గోనెగండ్లలో జగనన్నకు చెబుతాం-గడప గడప కార్యక్రమంలో పాల్గొనే నాయకులను ప్రజలు స్థానిక సమస్యలపై నిలదీయాలని పిలుపునిచ్చారు.ఈరోజు పర్యటన చేసిన మొట్టిగేరిలో ప్రజలకు బియ్యం పంపిణీ చేసే వాహనాలు 2 నెలలుగా కనిపించటం లేదని చెపితే ఒక నెల వాహనం చెడిపోయింది అన్నారు మరో నెల సర్వర్ మోరాయిస్తుంది అని అంటున్నారని అన్నారు.వైసీపీ నాయకులు ప్రభుత్వ సంక్షేమ పథకాలు ఇచ్చాము అని చెబుతున్నారు అందులో సగానికి పైగా లబ్ధిదారులకు షరతులు పెట్టి కోతలు పెట్టారని ఆరోపించారు.ఇప్పుడూ ఇచ్చే సంక్షేమ పథకాలు మేము ఇచ్చాం అని గొప్పలు చెబుతున్నారు మరీ ఆ పథకాలు సీఎం జగన్ మోహన్ రెడ్డి గారీ జోబుల్లోంచి ఇవ్వడం లేదని నాలుగున్నర ఏళ్ళలో ప్రజలపై ఛార్జిలా భారం మోపి వారి నుండీ వసూలు చేసి ఇచ్చే పథకాలు కాదా అన్నారు.మరీ చిత్తశుద్ధి ఉంటే గోనెగండ్ల గ్రామంలో అనేక సమస్యలు తీష్ట వేసి ఉన్నాయి ఆ సమస్యలు ఈ నాలుగున్నర ఏళ్ళలో పథకాల పేరు తప్ప ఎక్కడ అభివృద్ధికి నోచుకోలేదని అన్నారు.గత టీడీపీ చంద్రబాబు హయాంలో మాజీ ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనాగేశ్వర రెడ్డి గారీ ఆధ్వర్యంలో అభివృద్ధి కార్యక్రమాలు మరియు సంక్షేమ పథకాలు ఇవ్వడం జరిగిందని ఈ వైసీపీ పాలనలో అభివృద్ధి శూన్యం అని అన్నారు.ప్రజలారా గమనించండి ఎన్నికల స్టంట్ కోసం నాలుగున్నర ఏళ్ళు రాని,అభివృద్ధి చేయని ఈ నాయకులు ఇప్పుడూ మీ ఇంటింటికీ వస్తున్నారు స్థానిక సమస్యలను బస్ చార్జీలు పెంపు కరెంటు చార్జీల పెంపుపై నిలదీయండి.రైతన్నల్లారా వ్యవసాయానికి తొమ్మిది గంటలు కరెంటు



ఇస్తామన్నా నేతలు ఇప్పుడూ కేవలం ఏడు గంటలు ఇచ్చి-ఎల్ ఎల్ సి కాలువ ద్వారా రావాల్సిన నీళ్లను రాకుండా మా పొలాలను ఎండగొడుతున్నారని నిలదీయండి.గోనెగండ్ల మండలాన్ని కరువు మండలంగా ఎందుకు ప్రకటించలేదో అడగండి.నిరుద్యోగుల్లారా మీకూ ఓట్లు గెలిపించాం నాలుగున్నర ఏళ్ళు అయ్యింది మాకు ఒక్క డిఎస్సి ద్వారా ఒక్క ఉపాధ్యాయ పోస్టు అయినా ఒక్క పోలీస్ ఉద్యోగం అయినా ఇచ్చారా అని నిలదీయండి.గత టీడీపీ హయాంలో ఇచ్చే నిరుద్యోగ భృతి ఎందుకు ఎత్తివేశావు జగనన్న అని నిలదీయండి.ఈ సమస్యల సుడిగుండంలో ఇసుక దొరక్క నిర్మాణాలు ఆగిపోయి భవన నిర్మాణం కార్మికుల వేదన వర్ణాణతీతం.బంగారం దొరుకుతుంది కానీ ఇసుక దొరకడం లేదని,దొరికే ఇసుక అక్రమ మార్గంలో ఒక్క ట్రాక్టర్ ఇసుక ఐదు వేలు పై మాటే అని ఇంటికీ వచ్చే నాయకుల్ని నిలదీయండి అని పిలుపునిచ్చారు.

# చంద్రబాబుకు బెయిల్ పై హర్షం

### టిడిపి-అంబేద్కర్ విగ్రహం ఎదుట బాణాసంచా పేల్చి సంబరాలు జరుపుకున్న టిడిపి నేతలు

ఎమ్మిగనూరు అక్టోబర్ 31 విభారె న్యూస్.తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు,మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కి స్కిల్ డెవలప్మెంట్ కేసులో ఆంధ్రప్రదేశ్ హైకోర్టు నాలుగు వారాలపాటు మధ్యంతర బెయిల్ మంజూరు చేయడంతో ఎమ్మిగనూరు నియోజక వర్గ టిడిపి శ్రేణులు సంబరాలు జరుపుకున్నారు. మాజీ కేంద్రమంత్రి, తెలుగుదేశం పార్టీ జాతీయ ఉపాధ్యక్షులు కోట్ల జయ సూర్య ప్రకాష్ రెడ్డి ఆదేశాల మేరకు మంగళ వారం టిడిపి నేతలు గాంధీ సర్కిల్ నుండి అంబేద్కర్ సర్కిల్ వరకు ర్యాలీ నిర్వహించారు. భారత రాజ్యాంగ నిర్మాత , బాబాసాహెబ్ డా.బి.ఆర్. అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం విగ్ర హం ఎదుట పెద్ద ఎత్తున బాణాసంచా పేల్చి సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా టిడిపి నేతలు మాట్లాడు తూ... సాగునీటి ప్రాజెక్టులు, మద్యం కుంభకోణం, ఇసుక దందా వంటి వాటిపై చంద్రబాబు పోరాటం ప్రారంభించగానే ప్రజల నుండి వస్తున్న స్పందన చూసి ఓర్వలేక కక్షపూరితంగా జగన్ సర్కారు తప్పుడు కేసులు బనాయించి జైలులో నిర్బంధించారని ఆవేదన చెందారు. నిజమే గెలిచిందని, ఎప్పటికీ నిజమే గెలుస్తుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో... టిడిపి నేతలు కదిరికోట ఆదెన్న, మాజీ జిల్లా వక్ఫ్ బోర్డు డైరెక్టర్ జి.అల్తాఫ్, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప్పర (సగర) ఫెడరేషన్ మాజీ డైరెక్టర్ ఉప్పర ఆంజనేయులు, కర్నూలు పార్లమెంట్ నియోజకవర్గ





టిడిపి కురువ సాధిక కమిటీ సభ్యులు అడ్వకేట్ కే.టి. మల్లికార్జున, నందవరం మండలం టిడిపి నాయకులు ముగతి వీరారెడ్డి, ఎమ్మిగనూరు మండలం టిడిపి నాయకులు బనవాసి శ్రీకాంత్ రెడ్డి, మాసుమాన్ దొడ్డి బోయ శ్రీనివాసులు, గుడికల్లు కోలంట్ల బోయ నాగరాజు, పట్టణ టిడిపి ముస్లిం మైనార్టీ నాయకులు కె. యం.డి. అబ్దుల్ జబ్బర్, గోరా బాషా, ఆఫ్ఘాన్ వలిభాష, జోహార్ అబ్బాస్, టిడిపి ఎస్సీ సెల్ నాయకులు రోజా ఆర్ట్స్ ఉసేని, దర్జీ మోషన్న, అల్వాల ప్రసాద్, యస్.సాల్మన్, జాలవాడి ఏసన్న, వన్నెల మోష తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్న మాజీ మంత్రి మూలింటి మారెప్ప





కర్నూలు జిల్లా ప్రతినిధి అక్టోబర్ 31 విభారె న్యూస్. ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు గిడుగురుద్ర రాజు ఆధ్వర్యంలో మాజీ మంత్రి మూలింటి మారెప్ప ఏఐసీసీ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే,రాహుల్ గాంధీ చేసే కార్యక్రమాలకు ఆకర్షితుడనై,కన్నతల్లి లాంటి కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నందుకు చాలా సంతోషంగా ఉందని మారెప్ప తెలియచేశారు. సోమవారం విజయవాడ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ఆఫీస్ లో ఏఐసీసీ కార్యదర్శి కృష్టఫర్ తిలక్ కర్నూల్ జిల్లా అధ్యక్షుడు కాంగ్రెస్ అధ్యక్షులు కె బాబురావు, నంద్యాల జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు జంగిటి లక్ష్మీ నరసింహా యాదవ్ సమక్షములో కండువా కప్పి పార్టీ లోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో కర్నూల్ జిల్లా ప్రధానకార్యదర్శి క్రాంతి నాయుడు, నంద్యాల జిల్లా ప్రధానకార్యదర్శి డాక్టర్ గార్లపాటి మద్దులేటి స్వామి,తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా సరిహద్దులో చెక్ పోస్టును ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ



కర్నూలు జిల్లా ప్రతినిధిఅక్టోబర్ 31 విభారె న్యూస్.తెలంగాణ రాష్ట్ర ఎన్నికల నేపథ్యంలో జిల్లా సరిహద్దు చెక్ పోస్టులలో ప్రత్యేక నిఘా ఉంచాలి... జిల్లా ఎస్పీ.అక్రమ రవాణా జరగకుండా గట్టి చర్యలు చేపట్టాలి.తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో ఆంధ్రప్రదేశ్ - తెలంగాణ రాష్ట్ర సరిహద్దు కర్నూలు జిల్లా,గూడురు మండలం పరిధిలో ఉన్న సుంకేశుల డ్యామ్ చెక్ పోస్టును జిల్లా ఎస్పీ జి. కృష్ణకాంత్ ఐపియస్ మంగళవారం ఆకస్మిక తనిఖీ చేసి పరిశీలించారు.తెలంగాణ రాష్ట్రంలో ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున ఆంధ్ర ? తెలంగాణ బార్డర్ చెక్ పోస్టులలో ఓటర్ల ను ప్రభావితం చేసే నగదు, మద్యం,అనుమతులు లేకుండా సరఫరా చేసే ఇతర వస్తువులు అక్రమ రవాణా జరగకుండా గట్టి చర్యలు చేపట్టాలన్నారు.చెక్ పోస్టులో విధులు నిర్వహిస్తున్న పోలీసు అధికారులు, సిబ్బంది అప్రమత్తంగా ఉండాలన్నారు.చెక్ పోస్టులలో ప్రత్యేక నిఘా ఉంచి ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీ చేయాలన్నారు.సెల్స్ ట్యాక్ అధికారులకు,సెబ్ పోలీసులు,లోకల్ పోలీసులకు జిల్లా ఎస్పీ పలు సూచనలు చేశారు.జిల్లా ఎస్పీ వెంట కర్నూలు పట్టణ డిఎస్పీ విజయశేఖర్, కోడుమూరు సిఐ మన్సురుద్దీన్ ఉన్నారు.

## జిల్లా సరిహద్దులో చెక్ పోస్టును ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ.




కర్నూలు జిల్లా ప్రతినిధిఅక్టోబర్ 31 విభారె న్యూస్.తెలంగాణ రాష్ట్ర ఎన్నికల నేపథ్యంలో జిల్లా సరిహద్దు చెక్ పోస్టులలో ప్రత్యేక నిఘా ఉంచాలి... జిల్లా ఎస్పీ.అక్రమ రవాణా జరగకుండా గట్టి చర్యలు చేపట్టాలి.తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో ఆంధ్రప్రదేశ్ - తెలంగాణ రాష్ట్ర సరిహద్దు కర్నూలు జిల్లా,గూడురు మండలం పరిధిలో ఉన్న సుంకేశుల డ్యామ్ చెక్ పోస్టును జిల్లా ఎస్పీ జి. కృష్ణకాంత్ ఐపియస్ మంగళవారం ఆకస్మిక తనిఖీ చేసి పరిశీలించారు.తెలంగాణ రాష్ట్రంలో ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున ఆంధ్ర ? తెలంగాణ బార్డర్ చెక్ పోస్టులలో ఓటర్ల ను ప్రభావితం చేసే నగదు, మద్యం,అనుమతులు లేకుండా సరఫరా చేసే ఇతర వస్తువులు అక్రమ రవాణా జరగకుండా గట్టి చర్యలు చేపట్టాలన్నారు.చెక్ పోస్టులో విధులు నిర్వహిస్తున్న పోలీసు అధికారులు, సిబ్బంది అప్రమత్తంగా ఉండాలన్నారు.చెక్ పోస్టులలో ప్రత్యేక నిఘా ఉంచి ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీ చేయాలన్నారు.సెల్స్ ట్యాక్ అధికారులకు,సెబ్ పోలీసులు,లోకల్ పోలీసులకు జిల్లా ఎస్పీ పలు సూచనలు చేశారు.జిల్లా ఎస్పీ వెంట కర్నూలు పట్టణ డిఎస్పీ విజయశేఖర్, కోడుమూరు సిఐ మన్సురుద్దీన్ ఉన్నారు.

# తప్పు చేయని నిప్పులాంటి మనిషి చంద్రబాబు.

### టిడిపి రాష్ట్ర కార్యదర్శి, ప్రొద్దుటూరు అసెంబ్లీ టిడిపి పరిశీలకుడు ఏ వి ఆర్ ప్రసాద్

విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి అక్టోబర్ 31:-రాజకీయాలలో నిబద్ధత,క్రమశిక్షణ, నిరంతరం ప్రజా సంక్షేమానికి కృషి చేస్తూ,ఎలాంటి తప్పులు చేయని నిప్పులాంటిమనిషి టిడిపి జాతీయ అధ్యక్షుడు,మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుఅని టిడిపి రాష్ట్ర కార్యదర్శి, ప్రొద్దుటూరు అసెంబ్లీ టిడిపి పరిశీలకుడు ఏ వి ఆర్ ప్రసాద్ మంగళవారం విడుదల చేసిన ఒక ప్రకటనలో పేర్కొన్నారు.స్కిల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ అక్రమ కేసులో చంద్రబాబునాయుడుకుమధ్యంతర బెయిల్రావడం ప్రజా విజయ మనిపేర్కొన్నారు . చంద్రబాబు పై అక్రమ కేసు పెట్టి జైల్లో పెట్టిన సమయంలోనుండిరాష్ట్రవ్యాప్తంగా మరియు దేశ ప్రపంచవ్యాప్తంగా తెలుగువారు నిరసనలు ధర్నాలు ఉద్యమాలు పూజలు చేశారని అన్నారు.ప్రజలు చేసిన పోరాటం ఫలించిందని పేర్కొన్నారు. వైసిపి ప్రభుత్వం రాజకీయ కక్షతో ప్రతిపక్ష పార్టీ నాయకులపై అక్రమ కేసులు పెట్టడం మానుకోవాలని హితువు పలికారు. తప్పులు చేయని చంద్రబాబుపై అభియోగాలు వైసిపి ప్రభుత్వం బనాయించిన అక్రమ కేసులన్నీ న్యాయస్థానాల్లో వీగిపోవడం ఖాయమని ఆశాభవం వ్యక్తం చేశారు.

వైసిపి ప్రభుత్వం సాగిస్తున్న దౌర్జన్యాలు, వేధింపులు, అక్రమ కేసుల దందాలు రాష్ట్ర ప్రజలందరూ గమనిస్తు న్నారని వచ్చే ఎన్నికల్లో వైసిపికి డిపాజిట్లు కూడా దక్కవని, ఓటుతో వైసీపీకి బుద్ధి చెప్పేందుకు ప్రజలంతా సిద్ధంగా ఉన్నారని ఏవిఆర్ ప్రసాద్ పేర్కొన్నారు,



EDITED, PRINTED,PUBLISHED AND OWNED BY **AVULA VIJAYA BHASKARA REDDY** PRINTED AT **SRI SANTOSH PRINTERS SHOP NO. 67-58/A2,OPP TAMIL NADU MERCANTILE BANK, OLD BUSTAND, KURNOOL- 518 001. ANDHRA PRADESH. PUBLISHED FROM AVULA HUSSAIN REDDY COLONY,7-5-230, NANDYAL ROAD ALLAGADDA-518 543. KURNOOL DISTRICT. ANDHRA PRADESH. EDITOR : AVULA VIJAYA BHASKARA REDDY. RNI No : APTEL/2019/77190**